## ఘన్‌పూర్ సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు



బోథ్ : కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

బోథ్, అక్టోబర్ 25: బోథ్ శాసన సభ నియోజకవర్గ పరిధిలోని ఘన్‌పూర్ అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద సీఐ భీమేశ్ ఆధ్వర్యంలో ఎస్ఐ రాము పర్యవేక్షణలో బుధవారం పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కార్లు, జీపులు, ఆటోలు, లారీలు, బస్సులు, ద్విచక్రవాహనాలను ఆపి తనిఖీలు చేశారు. తనిఖీలను వీడియోలో చిత్రీకరించారు. తనిఖీలో పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కరంజి (టీ) చెక్‌పోస్టు వద్ద..

తాంసి, అక్టోబర్ 25 : భీంపూర్ మండలం కరంజి(టీ) అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద సర్వేలైన్స్ బృందం నిరంతరంగా వాహన తనిఖీలు చేపట్టారు. బుధవారం మహారాష్ట్ర చిట్టెల నాగాపురం వైపు నుంచి, పిప్పర్‌షేండె నుంచి వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేశారు. అలాగే పాదాచారులను కూడా నిశితంగా గమనిస్తున్నారు. తనిఖీ టీం సభ్యులు గంగన్న, సునీల్, శివాజీ, వీడియోగ్రాఫర్ విశాల్ 24 గంటల పాటు అక్కడే ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారు.

## పలువురికి సన్మానం



ఉద్యోగం సాధించిన యువకులను సన్మానిస్తున్న సొసైటీ సభ్యులు

సోనాల, అక్టోబర్ 25 : సోనాలలోని ఎస్‌డబ్ల్యూఎఫ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అంగపల్లి రాకేశ్, మెడికల్ సీట్లు సాధించిన గొల్లపెల్లి అక్షర, అన్వేశ్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వినోద్, ప్రధాన కార్యదర్శి రమేశ్‌చందర్, సభ్యులు పాల్గొన్నారు.

## 27న భీంపూర్‌లో బీఆర్ఎస్ సమావేశం

భీంపూర్, అక్టోబర్ 25 : మండల కేంద్రంలోని అంగడి మైదానంలో ఈనెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ మేకల నాగయ్య, అనిల్ యువసేన ప్రతినిధి షేక్ అఫ్రోజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఇన్‌చార్జి గొడం నగేశ్, ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ దిశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. సకాలంలో నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువకులు హాజరుకావాలని కోరారు. అలాగే 26వ తేదీన అభ్యర్థి నిపాని, పిప్పల్‌కోటి గ్రామాల్లో జాదవ్ అనిల్ ఇంటింటి ప్రచారం చేస్తారని పేర్కొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ కమిటీ ఎన్నిక



ఎన్నికైన విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు

తాంసి, అక్టోబర్ 25 : మండలంలోని బండల్‌నాగపూర్ గ్రామంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బొండ్ల నారాయణ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కుంట వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా దాసరి రవి, సామ మహేందర్ రెడ్డి, కార్యదర్శిగా ఎడిపెల్ల నిఖిల్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బండారి సంతోష్, సహ కార్యదర్శి చందల ఉమేశ్, బజరంగ్ దళ్ సంయోజక్ గోలి చరణ్, సహ సంయోజక్ మల్కాజి సాయి, గోరక్ష సంయోజక్ ముష్టి మోహన్, సహాయ సంయోజక్ పసుపుల తరుణ్, విద్యార్థి ప్రముఖ్ మల్లెల నరేందర్, ముష్టి బన్ని పాల్గొన్నారు.



ఇచ్చోడ: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బోథ్: ప్రచారం చేస్తున్న బోథ్ జడ్పీటీసీ సంధ్యారాణి

# సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి

- బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్
- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం



బోథ్ : మాట్లాడుతున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్, అక్టోబర్ 25 : బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతున్నదని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నాగపూర్, మందబొగూడ, అందూర్, బీర్లాగొంది గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ నాగపూర్‌లో రూ.కోటితో రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల అనంతరం రోడ్డు పూర్తి చేస్తామన్నారు. అటవీ ప్రాంతంలో భూముల్లో పంటలు పండకపోతే సీఎం కేసీఆర్ మీ కష్టాలను గుర్తించి పోడు పట్టాలు ఇచ్చి, భూములో బోర్లు వేయించిన పెద్ద మనసు కేసీఆర్‌ది అన్నారు. కష్టాలు తెలిసిన నాయకుడు, మీ ఇంటి బిడ్డ జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, కదం ప్రశాంత్, ఆదివాసీ గ్రామ పటేళ్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### ఇస్లాంనగర్‌లో..

ఇచ్చోడ, అక్టోబర్ 25 : మండలంలోని ఇస్లాంనగర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పార్టీ మ్యానిఫెస్టో గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతమ్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ముండే పాండురంగ్, ఎంపీటీసీ గాడ్గె సుభాష్, మాజీ మండలాధ్యక్షుడు మెరాజ్ అహ్మద్, సర్పంచ్ అమీనా బీ ఫరీద్, మాజీ ఎంపీటీసీ నార్వాడే రమేశ్, షాబీర్, ఇచ్చోడ ఉపసర్పంచ్ శిరీష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్, పురుషోత్తం రెడ్డి, గోనె లక్ష్మి, పాండురంగ, జాదవ్ మనోహర్, సచిన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బోథ్‌లో..

బోథ్, అక్టోబర్ 25 : బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ విజయాన్ని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మళ్లీ అధికారంలోకి వస్తే రూ.400 గ్యాస్ సిలిండర్, బీమా పథకం, పింఛన్ల పెంపు తదితర పథకాలను అమలు చేస్తున్నదని ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో బోథ్ జడ్పీటీసీ సంధ్యారాణి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ బీ నారాయణ రెడ్డి, ఆత్మ చైర్మన్ ఎం సుభాష్, గ్రంథాలయ డైరెక్టర్ రమణ గౌడ్, రాజు, రఫీ, బుచ్చన్న, దేవీదాస్ పాల్గొన్నారు.

### కోల్హారిలో..

బజార్‌హత్నూర్, అక్టోబర్ 25 : రాష్ట్రంలో పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి పార్టీని ఆదరించాలని పార్టీ నాయకుడు చట్ల గజ్జయ్య అన్నారు. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గెలుపును కోరుతూ మండలంలోని కోల్హారి గ్రామంలో గ్రామ పటేల్ శంకర్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ఇంటింటికీ అందుతున్న ఫలాలపై కరపత్రాల ద్వారా వివరించారు. కార్యక్రమంలో నాయకులు జ్ఞానేశ్వర్, శేఖర్, చైతన్య, రమణ, మహేందర్‌గౌడ్, భోజన్న, బంజ విశ్వేశ్వర్, డుబ్బుల మల్లేశ్, మడిగే రమేశ్, యోగి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



బజార్‌హత్నూర్ : కోల్హారిలో కరపత్రాలతో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## నాణ్యతతో సోయా పంటను తీసుకురావాలి

తాంసి, అక్టోబర్ 25: రైతులు సోయా పంటను నాణ్యతతో తీసుకురావాలని తాంసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో కేశవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మార్క్‌ఫెడ్‌లో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరాకు 6 క్వింటాళ్ల 50 కిలోలు, తేమశాతం 14 మించి ఉండరాదని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులు ఆధార్ కార్డ్, పట్టా పాస్ బుక్, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీలు తీసుకురావాలన్నారు. సోయా పంటను త్వరలో గ్రామాల వారీగా కొనుగోలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జామిడి పీఏసీఎస్ సీఈవో రాంరెడ్డి, హస్నాపూర్ సీఈవో దత్తు, సిబ్బంది గణేశ్, కార్తీక్, ఆశన్న పాల్గొన్నారు.



సోయా పంట కొనుగోలును ప్రారంభిస్తున్న సీఈవో కేశవ్